తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...


తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : | గురువారం 15.10.2026

రైల్వే ఉద్యోగులకు
దసరా ధమాకా..!
78 రోజుల బోనస్
ప్రకటించిన కేంద్రం



హైదరాబాద్ సూర్యోదయ వార్త

దసరా పండుగల వేళ రైల్వే ఉద్యోగులు ఆత్రుతగా ఎదురుచూసే శుభవార్త రానే వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 11.40 లక్షల మంది రైల్వే సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం భారీ తీపి కబురు అందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్.. అర్హులైన రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనంతో సమానమైన బోనస్‌ను ఆమోదించింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ. 2,009.61 కోట్లు విడుదల చేయనుంది. ఈ పండుగ బోనస్ ద్వారా మొత్తం 11,40,770 మంది నాన్-గెజిటెడ్ రైల్వే ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. అర్హత కలిగిన ప్రతి ఉద్యోగికి గరిష్టంగా రూ. 17,951 బోనస్ రూపంలో అందనుంది. రైల్వే శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 'గ్రూప్ సీ' సిబ్బందికి ఈ బోనస్ లభిస్తుంది. ట్రాక్ మెయింటెనెర్లు, లోకో పైలట్లు, ట్రైన్ మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ 'సీ' ఉద్యోగులు ఈ బోనస్ పొందనున్నారు. రైల్వే సిబ్బంది కనబరిచిన అద్భుత పనితీరుకు గుర్తింపుగా ఈ బోనస్‌ను ఆమోదించినట్లు కేంద్ర కేబినెట్ తెలిపింది. ఈ ప్రోత్సాహకం రాబోయే రోజుల్లో రైల్వే సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.



మనకు ఏ రాష్ట్రంతోనూ పోటీ లేదు..
చైనా, జపాన్‌తోనే పోటీ
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

సమాఖ్యల అవసరం ప్రస్తుతం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026ను ప్రారంభించిన ఆయన సమావేశంలో ప్రసంగించారు. సమైఖ్య అనే పదం చాలా బలమైనదని, ఈ అధునాతన యుగంలో అది అత్యంత అవసరమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, కొత్త తరానికి నూతన వాణిజ్య చట్టాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలకు ఎదగడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.



- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యం
- తెలంగాణను మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం
- సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలని వ్యాఖ్య

హైదరాబాద్ సూర్యోదయ వార్త

అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపించటంలో మన దేశ యువత ఎలోన్ మస్క్ తో పోటీ పడుతోందని, గ్లోబల్‌గా వస్తున్న మార్పులకు అనుగుణంగా అందరూ పని చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త తరానికి తమ ఆలోచనలు అందించే ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఈ తరం జనరేషన్‌కి లెగసీ, సక్సెస్ స్టోరీలను తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందేళ్ళ స్వతంత్ర ప్రయాణంలో ఇప్పుడు మనం ఎక్కడికి చేరుకున్నాం అనేది సమీక్ష చేసుకోవాలని, 2047 అనేది చాలా కీలకమైన సమయమని వ్యాఖ్యానించారు. నీతి ఆయోగ్ లో కూడా ప్రధాని మోడీకి ఈ అంశంపై సూచన చేశామని, వారు కూడా రాష్ట్రాల సహకారం కోరుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, ఆ తర్వాత కేవలం అభివృద్ధి మీదనే తమ ఫోకస్ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీ తెచ్చి పారిశ్రామిక రంగాన్ని పెంచే పనిలో ఉన్నామని, ఓఆర్ఆర్ రావడం వల్ల చాలా ఏరియాలకు మంచి యాక్సెస్ వచ్చిందని చెప్పారు. యువ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని,

- మిగతా 2 లో..



ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా
'హైలో' యాప్
రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

ఖైరతాబాద్ : ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అంతర్జాతీయ స్థాయి సంస్థలతో పోటీపడేలా స్థానిక స్టార్టప్ కంపెనీలు నూతన సాంకేతికతతో ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నగరంలోని సోమాజిగూడ మెర్క్యూర్ హోటల్‌లో తెలంగాణకు చెందిన ఎస్‌కే రైడో సంస్థ రూపొందించిన 'హైలో' రైడ్ హైలింగ్ యాప్‌ను సంస్థ నిర్వాహకులు శ్రీకాంత్, మహర్షిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్థానిక స్టార్టప్ సంస్థలకు ప్రభుత్వం, ప్రజల నుంచి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రూపొందించిన హైలో యాప్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బైక్, ఆటో, కార్ల ప్రయాణాలకు ఒకే యాప్ ద్వారా సేవలు అందించడం, సర్జ్ ప్రైసింగ్ లేకుండా పారదర్శక చార్జీలు అమలు చేయడం ప్రత్యేకతలని పేర్కొన్నారు. ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసం 24 గంటల అత్యవసర సహాయ సేవలు, రాపిడ్ ఎస్ఓఎస్, సైలెంట్ అలర్ట్ వంటి ప్రత్యేక సదుపాయాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రయాణ వివరాలను ముందుగా ఎంపిక చేసుకున్న ముగ్గురు వ్యక్తులకు పంపించుకునే అవకాశం ఉందన్నారు. ప్రయాణ సమయంలో వాహనం అనుకోకుండా చెడిపోతే ప్రత్యామ్నాయ వాహనం ద్వారా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చే సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లు, ముందుగా నిర్ణయించిన పారదర్శక చార్జీలు, టిప్ ఇవ్వాల్సిన అవసరం లేకపోవడం ఈ యాప్ ప్రత్యేకతలుగా పేర్కొన్నారు. డ్రైవర్లకు సులభమైన నమోదు ప్రక్రియ, సరళమైన ప్రణాళికలు, పారదర్శక ధరల విధానం, కిలోమీటరుకు మెరుగైన ఆదాయం కల్పించడమే లక్ష్యంగా యాప్‌ను రూపొందించినట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. ప్రతి ప్రయాణం అనంతరం డ్రైవర్లకు చెల్లింపులు చేసే విధానంతో పాటు బైక్, ఆటో సేవలపై ఎలాంటి కమీషన్ వసూలు చేయకుండా సేవలు అందించనున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి



మూడేళ్లలో రూ.1,64,431 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ

- ఈ లెక్కలపై ఎలాంటి చర్చకైనా, సవాల్‌కైనా సిద్ధం
- రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు..
- జిల్లా వనరుల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు
- అచ్చంపేటను ప్రధాన జంక్షన్‌గా తీర్చిదిద్దుతాం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2

పంటలు ఎండొద్దు..
రేయింబవళ్లు విద్యుత్ సరఫరా చేయండి

- వచ్చే 20 రోజులు అత్యంత కీలకం..
- విద్యుత్ సరఫరాలో అంతరాయాలను సహించేది లేదు
- విద్యుత్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం..
- నిర్లక్ష్యం చేస్తే ఐఏఎస్‌లను సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

2 లో



పేదల సామాజిక భద్రతకు
మరింత భరోసా..
దివ్యాంగుల సంక్షేమానికి పెరిగిన ఆసరా



- 53,428 కోట్లతో రానున్న ఐదేళ్లపాటు 'ప్రధానమంత్రి సామాజిక సహాయత యోజన'కు కేంద్ర కేబినెట్ ఆమోదం
- 18 ఏళ్ల కనీస వయోపరిమితి తొలగింపు.. పుట్టినప్పటి నుంచే అర్హులైన దివ్యాంగులకు పెన్షన్
- దివ్యాంగుల కేంద్ర పెన్షన్ సహాయం 25% పెంపు
- పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు ఈ సంస్కరణలే నిదర్శనం
- జి.కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి

2

సింగరేణిని దోచుకుంటూ కార్మికుల పొట్టకొడుతున్న కాంగ్రెస్

- గోదావరిఖని సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ధ్వజం
- పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అట్టహాసంగా బీఆర్ఎస్ 'సింగరేణి కార్మిక గర్జన' బహిరంగ సభ
- జనసముద్రంగా మారిన కోల్‌బెల్ట్ ప్రాంతం.. పోటెత్తిన కార్మికులు, గులాబీ శ్రేణులు
- కమీషన్ల కక్కుర్తితో సింగరేణిని ఆర్థిక సంక్షోభం వైపు నెడుతున్నారని మండిపాటు
- కేసీఆర్ హయాంలో కార్మికులకు దక్కిన గౌరవాన్ని, నేడు జరుగుతున్న మోసాలను ఎలుగెత్తి చాటిన కేటీఆర్



హైదరాబాద్ సూర్యోదయ వార్త

తెలంగాణ జీవనాడి అయిన ప్రసిద్ధ సింగరేణి కాలరీస్ సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా దోచుకుంటోందని, కమీషన్ల కోసం సంస్థను పూర్తిగా కొల్లగొడుతూ కార్మికుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన భారీ 'సింగరేణి కార్మిక గర్జన' బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ పేరు తలవగానే ఈ కోల్‌బెల్ట్ మొత్తం కదిలివస్తుందని, కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ సింగరేణి సంస్థను బలహీనపరిచేందుకు కుట్రలు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలి, నిధుల మళ్లింపునకు పాల్పడుతూ సంస్థను నిలువునా ముంచేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ సాధనోద్యమంలో సింగరేణి కార్మికులు చూపిన చైతన్యాన్ని, వారు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. సంస్థలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పక్కనపెట్టి, విదేశాల నుంచి అత్యధిక ధరకు బొగ్గు దిగుమతి చేసుకుంటూ కాంగ్రెస్ పెద్దలు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కమీషన్ల కోసం తీసుకుంటున్న ఈ తుగ్లక్ నిర్ణయాల వల్ల సింగరేణి ఆర్థిక మూలాలు దెబ్బతింటున్నాయని, సంస్థను లాభాల నుంచి నష్టాల బాట పట్టించేలా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ కార్మికులకు అందాల్సిన బోనస్‌లు, ప్రయోజనాలను నిలిపివేశారని మండిపడ్డారు. ప్రభుత్వాల మారినప్పుడల్లా కార్మికుల హక్కులను హరించే చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు దక్కిన గౌరవం, ప్రతిఏటా ఇచ్చే లాభాల్లో వాటాలు, అద్భుతమైన సంక్షేమ పథకాలను నేడు కాంగ్రెస్ పాలకులు పూర్తిగా నీరుగారుస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కార్మికులకు ఇళ్ల స్థలాల హక్కులు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, సింగరేణి ఆస్తిత్వాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. సింగరేణి కార్మికులకు ఏకైక రక్షకులుగా బీఆర్ఎస్ నిలుస్తుందని, కార్మికుల ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశికారి, వాళ్ల హరీష్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ..

- నదేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం...
- పేదింటి కుటుంబాలకు సన్నబియ్యం

ద్వారా భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం...



మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 14(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండలం పూరేడుపల్లి గ్రామంలో బుధవారం గ్రామ పార్టీ అధ్యక్షులు సింగ నరసింహారావు ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం అని ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు, ఈ పంపిణీ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాయం అనిత, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కొప్పుల నవీన్, ప్రధాన కార్యదర్శి ,శాఖ అజ్మత్, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తోలే0 నాగబాబు. మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎట్టి సారయ్య. సీనియర్ నాయకులు పూణెం నరసయ్య. ఎట్టి శ్రీను. నరేష్ తదితరులు పాల్గొన్నారు...

గుర్తుతెలియని మృతదేహం కలకలం!

- శంకరాజుపల్లి సమీపంలో మృతదేహం గుర్తింపు
- పోలీసులకు సమాచారం..
- దుర్వాసనతో వెలుగులోకి వచ్చిన ఘటన...
- తుపాకులగూడెం రోడ్డుపక్కన మృతదేహం..

ఏటూరునాగారం, అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి శివారులోని తుపాకులగూడెం వెళ్లే ఆర్అండ్బీ రహదారి పక్కన తిరుగురాళ్ల సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. బుధవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన కొందరికి రహదారి పక్కన ఉన్న పొదల ప్రాంతం నుంచి దుర్వాసన రావడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ క్రమంలో మృతదేహాన్ని గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్ఐ బి. మహేష్‌కు విషయం తెలియజేయగా, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించే అవకాశం ఉంది. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. మృతుడి ఆచూకీ, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసుల దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది.

మంగపేట రైతాంగానికి నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా..

- మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు..
- రైతుల విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించిన ఎన్పిడిసిఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి--మంత్రి సీతక్క చొరవతో రైతులకు ఊరట..

మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)





– తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల తో , మంగపేట మండల రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై తక్షణమే స్పందించిన తెలంగాణ రాష్ట్ర ఎన్పిడిసిఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఈరోజు మంగపేట మండలంలో పర్యటించి,రైతుల విద్యుత్ అవసరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎలనినో ప్రభావం,వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో,మంగపేట మండలంలో అత్యధికంగా సాగు చేసే వరి పంట ప్రస్తుతం చివరి దశలో ఉందని తెలిపారు.ఈ కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని,అందువల్ల వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకున్న సీఎండీ వరుణ్ రెడ్డి,మంగపేట మండల రైతులకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామని,వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్‌ను నిరంతరాయంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా స్పందించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కు ఎన్పిడిసిఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని,రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని పేర్కొన్నారు...

శాకాంబరి దేవిగా అమ్మవారు..!

ఏటూరునాగారం. అక్టోబర్ 14 (సూర్యోదయ వార్త ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా ఏటూరు నాగారం రామాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు బుధవారం అమ్మవారిని శాఖాంబరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. జై భవాని. శ్రీ మాత్రే నమ అంటూ భక్తులు అమ్మవారిని . భక్తితో కొలిచారు..

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి..!

- ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు..
- ఓటరు నమోదు అధికారి, - ఆర్డీవో కృష్ణవేణి

ములుగు. అక్టోబర్ 14 సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సూచించారు. బుధ వారం ములుగు ఆర్డీవో కార్యాలయంలోని తన ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026, వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలపై చర్చించారు.ఈ సంద ర్భంగా ఓటరు నమోదు అధికారి, ఆర్డీవో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులు, ముఖ్యంగా 18 నుంచి 19 ఏళ్ల యువత ఓటరు నమోదుకు ముందుకు రావాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు



నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల బూత్‌స్థాయి ఏజెంట్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అనుసంధానం కాని ఓటర్ల వివరాలు, అసంగతతలున్న నమోదులకు సంబంధించి 41,900 నోటీసులు రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 41,764 నోటీసులను అందజేశామని, మిగిలిన నోటీసులను రాబోయే వారం పది రోజుల్లో అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఆగస్టు 17న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అక్టోబర్ 7 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరించినట్లు వివరించారు. ఫారం--6 ద్వారా 748, ఫారం--7 ద్వారా 13, ఫారం--8 ద్వారా 803 దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిపై విచారణ చేపట్టి, అవసరమైన ధ్రువ పత్రాలు సమర్పించిన అర్హుల దరఖాస్తులను ఆమోదించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు చెప్పారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాల జాబితాలను సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు .పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదుకు సంబంధించి ఫారం--18 ద్వారా అంతర్జా లంలో 4,186 దరఖాస్తులు, నేరుగా 6 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అంతర్జాలంలో అందిన దరఖా స్తుల్లో 47 దరఖాస్తులను ఆమోదించామని, మిగిలిన వాటిని నిర్ణీత సమయంలో విచారించి తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఓటర్ల జాబితా ప్రక్రియపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు..ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్లు గణపతి, నితీష్, సంబంధిత సిబ్బంది, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు..

ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్‌లో భారీ పెరుగుదల..!

- వ్యవసాయ అవసరాలు, ఏసీలు, కూలర్ల వినియోగంతో పెరుగుతున్న విద్యుత్ వినియోగం..
- నిరంతర విద్యుత్ సరఫరాకు టీజీఎన్పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు..
- ముందస్తు ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలి..
- ములుగు సర్కిల్ పరిధిలో పలు విద్యుత్ సబ్‌స్టేషన్లు తనిఖీ చేసిన సీఎండీ..

మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)





ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వ్యవసాయ విద్యుత్ వినియోగంతో పాటు ఏసీలు, కూలర్ల వాడకం పెరగడం వల్ల విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.బుధవారం ములుగు సర్కిల్ పరిధిలో పర్యటించిన సీఎండీ కమలాపూర్‌లోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు మంగపేట, మల్లూరు, అబ్బాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అనంతరం ములుగులోని ఎస్పీఎం షెడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ల నిర్వహణ, విద్యుత్ పరికరాల పనితీరు, ప్రస్తుత విద్యుత్ సరఫరా పరిస్థితులను సమీక్షించారు.రాబోయే సీజన్‌లో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు, గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యుత్‌కు గరిష్ఠ డిమాండ్ ఉండే సమయాల్లో అంతరాయాలను తగ్గించేందుకు, సాధ్యమైన చోట్ల విద్యుత్ లైన్ క్లియరెన్స్‌లను (ఎలసీ) సాయంత్రం వేళల్లోనే ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.11 కేవీ ఫీడర్లపై విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు సంబంధిత సిబ్బంది వెంటనే స్పందించి లోపాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనవసరంగా లైన్ క్లియరెన్స్ లు తీసుకోకూడదని సూచించారు . క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను (డీటీఆర్) తక్షణమే మార్చి, విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు నష్టం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సీఎండీ వెంట ములుగు సర్కిల్ ఎస్ఈ బిక్షపతి, ములుగు డీఈ రాజు, ఏటూరునాగారం ఏడీఈతో పాటు ఇతర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు...

జనగణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించాలి..!

- వివరాల నమోదులో ఖచ్చితత్వం పాటించాలి.
- ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్

ములుగు. అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి.)



జనగణన--2027 రెండో దశ జనాభా గణనను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది తమ విధులపై పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ సూచించారు.జనగణన విధుల్లో భాగంగా ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు అక్టోబర్ 13, 14 తేదీల్లో ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెండు రోజుల శిక్షణ నిర్వహించారు. బుధవారం నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకొని, జనగణన వివరాల నమోదులో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గతంలో కాగితాలపై నమోదు చేసిన జనగణన వివరాలను ఈసారి ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా సేకరించనున్నందున సంబంధిత సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జనగణన నిర్వహణ, పర్యవేక్షణకు ఉపయోగించే సీఎంఎంఎస్ పోర్టల్‌పై సిబ్బంది పూర్తి అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత వివరాలను సీఎంఎంఎస్ పోర్టల్‌లో తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు.రెండో దశ జనాభా గణనలో అడగనున్న 40 ప్రశ్నలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణ సమ యంలో సందేహాలను నివృత్తి చేసుకొని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ శిక్షణలో హైదరాబాద్‌లోని జనగణన కార్యకలాపాల సంచాలకుల కార్యాలయం నుంచి విచ్చేసిన సాంకేతిక అధికారి ఏ.ఆర్. యువేందర్ బాబు, జనగణన అధికారి, ప్రధాన శిక్షకుడు సి.హెచ్. నాయుడు ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ అందించారు.ఈ కార్యక్ర మంలో కలెక్టరేట్ పర్యవేక్షకురాలు మంజుల, ములుగు ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ గణాంక అధికారి భూక్య లాల్ నాయక్, సంబంధిత పాల్గొన్నారు..

బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ - సి.హెచ్. మహేందర్ జి.

ములుగు. అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి అన్నారు.బుధవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాల పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, పూల సంబరాలకు, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగ విశిష్టతను భావితరాలకు తెలియజేస్తూ, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.తేది.16.10.2026 శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుంచి ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాల్లో మహిళా ఉద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయా శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఉత్సవాల్లో పాల్గొనేందుకు అనుమతిస్తూ, వారి భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని జిల్లా అధికారులకు సూచించారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు సంపత్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

తాడ్వాయి ఎంపీడీవో కార్యాలయంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు....

- ఆటపాటలతో సందడి చేసిన మహిళాలు సిబ్బంది!
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు..
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న తాడ్వాయి మండల ఎంపీడీవో.. రంగబోట్ల తేజ...





తాడ్వాయి. ములుగు జిల్లా అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలోని బుధవారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడువాయి మండలం ఎంపీడీవో. రంగ బోట్ల తేజ హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ పండుగ సందడిని మరింత పెంచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయ పండుగల ద్వారా ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న తాడ్వాయి మండలం గ్రామపంచాయతీల సర్పంచులు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు తెలిపారు...

ఎల్ నీనో ప్రభావం.. బతుకమ్మ పూలకు కొరత..!



- ములుగు. అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పూల కోసం మహిళలు పల్లెల్లో వెతుకులాట కొనసాగిస్తున్నారు. ఎల్ నీనో ప్రభావంతో ఈ ఏడాది పూల కొరత ఏర్పడింది. గతంలో వ్యవసాయ భూముల వద్ద సమృద్ధిగా లభించిన తంగేడు.గునుగు తదితర . పూలు ఇప్పుడు దొరకడం కష్టంగా మారింది. మార్కెట్ లోను ఈ పూలకు భారీ డిమాండ్ నెలకొంది. దీంతో మహిళలు పూల సేకరణకు ఇబ్బందులు పడుతున్నారు...

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

ఎస్పై అఖిల ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు



లక్ష్మీదేవిపల్లి. అక్టోబర్ 14 (సూర్యోదయ వార్త)

రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా లక్ష్మీదేవిపల్లి ఎస్పై అఖిల ఆధ్వర్యంలో మండలంలోని ప్రధాన కూడలిలో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారుల భద్రతపై దృష్టి సారిస్తూ హెల్మెట్ వినియోగం, వాహన బీమా పత్రాలతో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పై అఖిల వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనదారుడి ప్రాణాలకే కాకుండా, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు కూడా ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. క్షణిక నిర్లక్ష్యం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు చెల్లుబాటయ్యే బీమా పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పై అఖిల సూచించారు.

హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆదివాసీల ఆత్మ గోషా - ప్రభుత్వానికి హెచ్చరిక..





ములుగు. అక్టోబర్ 14(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

హైదరాబాద్‌లోని బుధవారం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన "ఆదివాసీల ఆత్మ గోషా"కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్ తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ, పలు కీలక డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.– ప్రధాన డిమాండ్లు మరియు హెచ్చరికలు:

ఎస్టీ జాబితా నుండి లంబాడిల తొలగింపు:

జాబితా నుండి లంబాడిలను తొలగించే దిశగా తక్షణమే ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించాలి. 50 ఏళ్లుగ ఆదివాసీలు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగలలో అక్రమంగా ఎస్టి జాబితాలో కలిసిన లంబాడిల వాళ్ళ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వలు ఆదివాసీలను కేవలం ఓట్ల కోసం ఏజెన్సీ ఏరియా లో ఉన్న కానిజ సంపాదన కోసం వాడుకుంటున్నారే తప్ప ఆదివాసీలు కోల్పోతున్న హక్కులు చట్టాలను పట్టించు కోవడం లేదు 1/70 చట్టం అమలు – ప్రభుత్వ బాధ్యత:లి 1/70 చట్టం కేసుల్లో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. గిరిజనేతరులు వేసిన కేసుల్లో ప్రభుత్వం ఇంప్లీట్ (ఇంప్లేడ్) అయి, ఆదివాసీల పక్షాన గట్టిగా వాదించాలి.గిరిజన్నేతరుల వలసలు విపరీతశీగ పెరగడం తో ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాలు విచ్చిన్నం అవుతున్నాయి ఇలాగే కొనసాగితే కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బర్తరఫ్: ఏజెన్సీ ఏరియాలో 1/70 చట్టాన్ని రద్దు చేయాలని అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి..జీవో నెం. 03 స్థానంలో కొత్త జీవో మరియు చట్టబద్ధత: రద్దయిన జీవో నెం. 03 స్థానంలో నూతన జీవోను తీసుకువచ్చి, × ఐ టి డి ఏ పరిధిలోని 29 శాఖల జీవోలకు చట్టబద్ధత కల్పించాలి.– పోడు భూములకు పట్టాలు:– తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీల సాగులో ఉన్న పెండింగ్ పోడు భూములన్నింటికీ వెంటనే పట్టాలు మంజూరు చేయాలి.

భవిష్యత్ కార్యాచరణ:.

ఐదో షెడ్యూల్, ఏజెన్సీ ప్రాంత చట్టాలు, హక్కులు మరియు జీవోలకు పూర్తి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడితో పాటు, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించేందుకు భారీ ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా వట్టం ఉపేందర్ గారు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.ఆదివాసీ ప్రజలు ఉద్యోగులకు మేధావులు ప్రజా ప్రతినిధులు మేల్కొనాలి ఆదివాసి సమాజం పై జరుగుతున్న అన్యాయాపై ప్రశ్నించలి ఉద్యోగలు హోదా పదవులు ముఖ్యం కాదు ఆదివాసులకు తమ ప్రాంత హక్కులు చట్టాలు ఆత్మబీమానం స్వయం పాలన స్వేచ్ఛ స్వతంత్ర ముక్యం వీటి కోసం ఎంతోమంది ఆదివాసీ పోరాట వీరులు యోధులు వారి త్యాగాలు అమూల్యమైనవి వాళ్ళ స్ఫూర్తితో భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు ఆదివాసులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..

ములుగు జిల్లాకు అరుదైన అవకాశం..!

- నిర్భయ ఫండ్‌తో మహిళల భద్రతకు భరోసా!..
- ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ విమెన్ అండ్ గర్ల్స్' పైలెట్ ప్రాజెక్టుకు ములుగు జిల్లా ఎంపిక..

న్యూఢిల్లీలో సమీక్షా సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు బోర్కడే, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత..





ములుగు. అక్టోబర్ 14:(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

మహిళలు, బాలికల భద్రత, రక్షణ, సాధికారతతో పాటు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్భయ ఫండ్ కింద అమలు చేయనున్న ప్రతిష్టాత్మకమైన 'ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ విమెన్ అండ్ గర్ల్స్' పైలెట్ ప్రాజెక్టుకు ములుగు జిల్లా ఎంపికైంది. మహిళలు, బాలికలకు సురక్షితమైన ప్రజా ప్రదేశాలు, సమాన అవకాశాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ దోహదపడనుంది. ఈ ప్రాజెక్టు అమలు, కార్యాచరణ ప్రణాళిక, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయం, మహిళలు మరియు బాలికల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 14న న్యూఢిల్లీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ హేమంత సహదేవరావు బోర్కడే, జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత హాజరై జిల్లాలో ప్రాజెక్టు అమలుకు సంబంధించిన ప్రణాళికలు, ప్రతిపాదిత కార్యక్రమాలపై వివరాలు సమర్పించ నున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మహిళలు, బాలికలకు సురక్షితమైన ప్రజా ప్రదేశాల అభివృద్ధి, అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, భద్రతపై అవగాహన కార్యక్రమాలు, మహిళల సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, అసంఘటిత రంగాల్లో పనిచేసే మహిళలు తమ సమస్యలు, అభివృద్ధి అవకాశాలు, విజయాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకునేందుకు 'నిర్భయ సదన్' వంటి ప్రతిపాదిత కార్యక్రమాల ద్వారా అనువైన వేదిక కల్పించే అంశాన్ని కూడా పరిశీలించనున్నారు. ములుగు జిల్లాకు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఎంపిక కావడం మహిళలు, బాలికల భద్రత, గౌరవం, స్వావలంబన, సమాన అవకాశాల దిశగా కీలక ముందడుగు. సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేసి మహిళలు, బాలికలకు మరింత సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేయనుంది..

భక్తిశ్రద్ధలతో అట్ల బతుకమ్మ సంబరాలు

జనసేన కార్యాలయంలో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు



కొత్తగూడెం (సూర్యోదయ వార్త)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కొత్తగూడెం విద్యానగర్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. డాక్టర్ జీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, జనసేన రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రతినిధి, ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో భాగంగా బుధవారం అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయబద్ధంగా అట్లతో పాటు వివిధ రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలతో సందడి చేసి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో పాల్గొనే మహిళలకు ప్రతిరోజూ బహుమతులు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా ఒకరికి పట్టుచీర, మరో ఐదుగురికి కన్సొలేషన్ బహుమతులు అందించనున్నారు. బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ మహిళల్లో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా డాక్టర్ జీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నారు.

డీజీపీ సీవీ ఆనంద్‌తో అమెరికా కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ బుధవారం రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో డీజీపీ సీవీ ఆనంద్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణలో నివసిస్తున్న అమెరికా పౌరులు ఇక్కడి అమెరికన్ కంపెనీల భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా ఈ భద్రతా విషయాలలో పోలీస్ శాఖ ఎలా సమన్వయంతో, ప్రోయాక్టివ్‌గా పనిచేస్తున్నదో డీజీపీ సీవీ ఆనంద్ వారికి వివరించారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. డీజీపీకి క్రికెట్‌పై ఉన్న ప్రత్యేక ఆసక్తిని తెలుసుకున్న అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్.. యూఎస్ కాన్సుల్ జనరల్ కార్యాలయం పేరు ముద్రించిన ప్రత్యేక క్రికెట్ బంతిని ఆయనకు జ్ఞాపికగా బహుమతిగా అందజేశారు. ఈ అరుదైన బహుమతిని తాను ఎప్పటికీ భద్రపరుచుకుంటానని డీజీపీ ఆనంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ భేటీకి ఆమె వెంట రీజినల్ సెక్యూరిటీ ఆఫీసర్ సిద్ధార్థ్ రామచంద్రన్, సీనియర్ ఫారిన్ సర్వీస్ నేషనల్ ఇన్వెస్టిగేటర్ వెంకట్ ఎంగిరేకుల హాజరయ్యారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

అందుకే ఆమిర్‌ను గమనించలేదు....



బాలీవుడ్ కథానాయకప్రీతి జింటా, ఆమిర్ ఖాన్‌ను పట్టించుకోలేదనే వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వీడియోపై ప్రీతి జింటా స్పందిస్తూ.. ‘‘క్లిక్‌బైట్ కోసం ఇలాంటి పనులు చేయడం మంచిది కాదు. నేను లోపల కొన్ని షాట్స్ షూట్ చేయాలనే తొందరలో, అలాగే ‘బట్వారా 1947’ ప్రమోషన్స్ కోసం ఫ్లైట్ అందుకోవాలనే కంగారులో ఉన్నాను. అందుకే ఆమిర్‌ను గమనించలేదు. ఒకవేళ మీ ఉద్దేశం ఏదైనా ప్రతికూలతను ప్రచారం చేయడమే అయితే ఇకపై నేను ఆగి ఫొటోలు దిగుతానని మాత్రం ఆశించవద్దు. ఆమిర్ పట్ల నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ప్రచారం చేయడం మంచి పద్ధతి కాద’’ని ఆమె అన్నారు. బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ నిర్మాణ సంస్థ రూపొందించిన చిత్రం ‘బట్వారా 1947’. సన్నీ దేఒల్ ప్రధాన పాత్రలోనటించారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వం వహించా రు. ప్రీతిజింటా, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలు పోషిం చారు.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ సినీప్రియుల్ని ఆక ట్టుకుంది.

‘ఆంద్రో డ్రీమ్స్’ ప్రత్యేక ప్రదర్శన...



చిత్ర దర్శకురాలు మీనా లాంగ్‌జామ్ రూపొందించిన ‘ఆంద్రో డ్రీమ్స్’ డాక్యుమెంటరీ ప్రత్యేక ప్రదర్శనను హైదరాబాద్‌లో నిర్వహించారు. మహిళా ఫొటోగ్రాఫర్లు, విజువల్ స్టోరీటెల్లర్స్ కోసం ఏర్పాటైన హర్‌ఫోకస్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో, షెపర్డ్ స్టోరీస్ సాంస్కృతిక వేదిక సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. హర్‌ఫోకస్‌ను స్పందన కోటేశ్వరమ్మ, కీర్తి సంగు, హృదయ పణుగటి, ప్రేరికా ఎం కలిసి స్థాపించారు.మణిపూర్‌లోని ఆంద్రో గ్రామానికి చెందిన 66 ఏళ్ల లైబీ అనే మహిళ, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల ఫుట్‌బాల్‌కు అందించిన ప్రోత్సాహం, ఆమె ప్రయాణం చుట్టూ ఈ డాక్యుమెంటరీ కథ సాగుతుంది. సినిమా ద్వారా మహిళల సంకల్పం, దర్శకురాలు ఆవిష్కరించారు. ప్రదర్శన అనంతరం మీనా లాంగ్‌జామ్ ప్రేక్షకులతో ముచ్చటిస్తూ డాక్యుమెంటరీ రూపకల్పన, ఆంద్రో గ్రామం నేపథ్యం, చిత్రంలోని పాత్రల అనుభవాలు, సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. మహిళల కథలను, ప్రాంతీయ సంస్కృతులను, విభిన్న జీవిత అనుభవాలను డాక్యుమెంట్ చేసి వాటిని విస్తృత ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో హర్‌ఫోకస్ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

మాలో ఛాన్స్ కొట్టేసిన మీనాక్షి చౌదరి?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రస్తుతం ‘మెగా 158’ అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో మోస్ట్ బ్యూటిఫుల్ నటి మీనాక్షి చౌదరి భాగం కాబోతున్నట్లు, ప్రస్తుతం ఆమెతో మేకర్స్ మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మీనాక్షి ఈ చిత్రంలో హీరోయిన్ పాత్రలో కాకుండా ఓ గెస్ట్ పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం.

ఆమెకు సంబంధించిన సన్నివేశాలు సెకండాఫ్‌లో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఈ సినిమాలో అసలు హీరోయిన్ పాత్ర ఉంటుందా? లేదా? అనే ఆసక్తి కూడా ప్రేక్షకుల్లో నెలకొంది. ఎస్‌ఎస్ తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం.

ఆ సంఘటనతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా



ప్రముఖ హిందీ నటుడు గోవిందా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇప్పటివరకు ఎన్నో చిత్రాల్లో అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆయన.. ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న గోవిందా.. తన జీవితంలో ఎదురైన విషాద సంఘటన గురించి, ఆ ఘటన తనపై ఎలాంటి ప్రభావం చూపిందో వివరించారు. గోవిందా మాట్లాడుతూ.. 1996లో తన తల్లి నిర్మలా దేవి మరణించారని, ఆమె మృతితో తాను తీవ్రంగా కృంగిపోయానని తెలిపారు. ఆమె లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో అర్థం కాక, జీవితంపై విరక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. ఆ బాధను తట్టుకోలేక ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకోవాలని కూడా భావించినట్లు వెల్లడించారు. అమ్మ మరణాన్ని తట్టుకోలేక చనిపోవాలని నర్మదా నది దగ్గరకు వెళ్లాను. నదిలోకి వెళ్తుండగా ఓ సాధువు నన్ను అడ్డుకున్నారు. ఆ సమయంలో నేను ఏం చేస్తున్నానో నాకు అర్థమైంది. నా పిల్లల కోసం బతకాలని నిర్ణయించుకున్నాను. మా తల్లి మరణించిన 10-15 రోజులకు ఆ ఆలోచన నుంచి పూర్తిగా బయటపడ్డానని గోవిందా తెలిపారు. ప్రస్తుత గోవిందా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు ప్రతి క్షణం ఎంతో భయంగా ఉండేది



టాలీవుడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ తన గత ప్రేమ జీవితంలో ఎదుర్కొన్న చేదు అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు తాను అనుభవించిన టాక్సిక్ రిలేషన్‌షిప్, ఎదుర్కొన్న మానసిక వేదన గురించి చెప్తూ ఎమోషనల్ అయ్యారు. ఆ బంధంలో ఉన్నంత కాలం ప్రతి క్షణం భయంతోనే బతికానని ఆమె తెలిపారు. ఆ రిలేషన్‌లో ఉన్నప్పుడు కనీసం తన సాధారణ పనులు కూడా ప్రశాంతంగా చేసుకోలేకపోయేదాన్ని అని చెప్పారు. ఏదైనా మాట్లాడే ముందు ఎదుటి వ్యక్తి ఎలా స్పందిస్తారో అని మనసులోనే వందసార్లు ప్రాక్టీస్ చేసుకోవాల్సి వచ్చేదని, ప్రతిరోజూ ఒక అనిశ్చిత భయం తనను వెంటాడేదని పేర్కొన్నారు. మనకు తెలియకుండానే చాలా నెమ్మదిగా, నిశ్శబ్దంగా ఆ భయాందోళన లోకి నెట్టబడతామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన మాజీ ప్రియుడి వల్ల తాను ఎన్నో మంచి సినిమా ప్రాజెక్ట్‌లను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. తన ప్రతి విషయంలోనూ అతడు ప్రత్యక్షంగా, పరోక్షంగా జోక్యం చేసుకునేవాడని తెలిపారు. క్రమంగా తన కుటుంబానికి, స్నేహితులకు తనను పూర్తిగా దూరం చేశాడని అన్నారు. బయటకు వచ్చినప్పుడు ఎవరైనా చూసి ఎలా ఉన్నావు అని ప్రేమగా అడిగితే ఎక్కడ ఏడ్చేస్తానో అని భయపడేదాన్ని అని చెప్పారు. ఎదుటి వ్యక్తి తనకు ఎంత హాని చేస్తున్నా, తన ఎదుగుదలను ఎలా అడ్డుకుంటున్నా ఒకానొక దశలో తన సొంత కుటుంబం నుంచే అతడిని కాపాడుతూ వచ్చానని ఆమె గుర్తు చేసుకున్నారు. అతడి ప్రవర్తన వల్ల చివరకు తన ఆత్మీయులకు, స్నేహితులకు పూర్తిగా దూరమైపోయానని అనుపమ ఎమోషనల్ అయ్యారు. ఆ బంధంలో ఉన్నంత కాలం ప్రతి క్షణం భయంతోనే బతికానని ఆమె తెలిపారు.

పూనకాలు తెప్పిస్తోన్న ‘కాకా’ టైటిల్ గ్లింప్స్



బాక్సాఫీస్ వద్ద ‘వాల్తేరు వీరయ్య’తో సంచలన విజయం సాధించిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతోంది. ఈ చిత్రంలో అనస్వర రాజన్, నివేథా పేతురాజ్, సునీల్, గెటప్ శ్రీను కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ‘మెగా-158’ నుంచి మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బిగ్ అప్‌డేట్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా (ఆగస్ట్ 22న) వచ్చేసింది. ఈ సినిమాకు ‘కాకా’ అనే వింటేజ్ అండ్ పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ గ్రాండ్‌గా టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ థమన్ ఎనర్జిటిక్ సంగీతాన్ని అందిస్తున్నారు. విడుదలైన గ్లింప్స్ విషయానికి వెళితే.. ఆక్వా రంగానికి చెందిన ‘కె. సత్యం’ అనే సూపర్‌వైజర్‌గా చిరంజీవి ఎంట్రీ ఇచ్చే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. చెన్నై టీమ్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ లోడ్ సకాలంలో చేరుతుందని భరోసా ఇవ్వడం, పండుగ టార్గెట్ పేరుతో సునీల్ అడిగిన లీవ్ తిరస్కరించడం లాంటి నేచురల్ సీన్స్‌తో కథపై ఆసక్తి పెరుగుతుంది. గెటప్ శ్రీను విసిరిన స్కూటర్ కీస్ నీటిలో పడిపోగా, ఓ కుక్క తెచ్చిన రిమోట్ మాగ్నెట్ సాయంతో వాటిని తీసే క్రమంలో లోపలి నుంచి తుపాకులు బయటపడడం ఊహించని ట్విస్ట్ ఇస్తుంది.

ఓటీటీలో ‘కాటాలన్’..




మలయాళంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ‘కాటాలన్’. ఇందులో ఆంటోనీవర్గీస్, సునీల్, దుషారా విజయన్, కబీర్ దుహాన్ సింగ్, జగదీష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. పాల్ జార్జ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. రవి బస్రూర్, అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు.

ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ‘కాటాలన్’ తాజాగా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది.

ప్రముఖ ఓటీటీ వేదిక ‘మనోరమా మ్యాక్స్‌లో’ ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. మలయాళంతో పాటు తమిళం, కన్నడ భాషల్లోనూ ఈ చిత్రాన్ని ఓటీటీలో అందుబాటులోకి తీసుకువచ్చారు. యాక్షన్, క్రైమ్ అంశాలతో తెరకెక్కిన ‘కాటాలన్’ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.

నచ్చకపోతే డబ్బులు వాపస్



రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా ‘పాంచాలి పంచభర్తృక’. దర్శకుడు గంగ సప్తశిఖర. రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ బ్యానర్స్ పై వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ), రాజ్ పవన్ శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మణ్యం నిర్మించారు. ఈ నెల 14న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ గంగ సప్తశిఖర మాట్లా డుతూ,‘మా సినిమా ఆద్యంతం మిమ్మల్ని ఎంటర్ టైన్ చేస్తుంది. దర్శకుడు గంగ సప్తశిఖర. రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ బ్యానర్స్ పై వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ), రాజ్ పవన్ శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మణ్యం నిర్మించారు. ఈ నెల 14న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది.